క్లుప్తంగా

ఓటు వినియోగంపై అవగాహన



యాతాలకుంటలో అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సత్తుపల్లిరూరల్: మండలంలోని యాతాలకుంట, రేగళ్లపాడు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఈవీఎంలపై ఓటర్లకు సోమవారం అవగాహన కల్పించారు. ఓటు వేసినప్పుడు ఈవీఎం ఎలా పని చేసేది వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, కానిస్టేబుల్ జగదీష్, బీఎల్ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

సత్తుపల్లి సీఐగా మోహన్‌బాబు



సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణ సీఐగా జిల్లెలమూడి మోహన్‌బాబు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఇంటిలిజెన్సీ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. సీఐ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ టి.కరుణాకర్ అశ్వారావుపేట సీఐగా బదిలీపై వెళ్లిన విషయం విదితమే.

ఒకసారి అవకాశం ఇవ్వండి

కల్లూరు: వచ్చే ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనకు అవకాశం ఇస్తే అన్నివర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ తెలిపారు. పట్టణంలో సోమవారం ఆయన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి పర్యటించారు. కల్లూరు కనకగిరి శివాలయంలో పూజలు చేశాక అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అలాగే, ఎంపీటీసీ దామాల జ్యోతి – రాజును కలిశారు. సర్పంచ్ ధరావత్ మోహన్, నాయకులు యాసా వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్‌కుమార్, మట్టూరి జనార్దన్, వైకుంఠి శ్రీను, ఉబ్బన శ్రీను, యంగల సురేష్, బసవ శ్రీకాంత్, బాలసాని లక్ష్మణ్, నేపాల్, నల్లగట్ల జమలయ్య, కర్నాటి శంకర్‌రెడ్డి, గోపి, షరీఫ్, రామకృష్ణ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

వేంసూరు: 2023–2024 ఆర్థిక సంవత్సరంలో ఫుడ్ ప్రాసెసింగ్, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పథకం (పీఎంఎఫ్ఎంఈ) స్కీంలకు మండలంలోని మహిళ స్వయం సహాయక సభ్యులు ఆగస్టు 1 నుంచి 15లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీఎం బొమ్మ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ విలువ రూ.40 వేలు 6 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార పథకం స్కీం రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు గ్రూపుగా గాని వ్యక్తిగతంగా చెసుకోవచ్చన్నారు.

ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీగా కిషోర్



నూతన కమిటీని అభినందిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం ఓసీ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీగా కిషోర్, అసిస్టెంట్ సెక్రటరీగా అజ్మద్ ఎన్నికయ్యారు. అలాగే, ట్రేడ్స్ మైన్స్ ఇన్‌చార్జ్‌గా సాంబశివరావు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్‌గా గంగాధరణి నాగేశ్వరరావు, ఈపీ ఆపరేటర్ల ఇన్‌చార్జ్‌గా యాదయ్యను ఎన్నుకున్నారు. బ్రాంచి కార్యదర్శి వీరస్వామితో పాటు నాయకులు సాంబమూర్తి, సుధాకర్, చంద్రయ్య, రాజేశ్వరరావు ఆధ్వర్యాన సోమవారం ఎన్నిక నిర్వహించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న మధిర సీఐ వసంత్‌కుమార్

ఎర్రుపాలెం: మధిర డివిజన్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని మధిర సీఐ జె.వసంత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. అనంతరం స్థానిక ఎస్సై ఎం.సురేష్‌తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో మరింతగా నిఘా పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌గాంధీ, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

కమీషన్ అందక.. ‘డీలా’ర్లు

- రేషన్ డీలర్లకు కమీషన్ విడుదలలో జాప్యం
- నాలుగు నెలలైనా జాడలేని నిధులు
- పట్టించుకోని అధికారులు



రేషన్‌బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్

కల్లూరు రూరల్: రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్లకు నాలుగు నెలలుగా కమీషన్ డబ్బులు ఇవ్వటం లేదు. రేషన్ షాపులకు బియ్యం కేటాయింపులు కేంద్రం, రాష్ట్రం 60–40 నిష్పత్తిలో ఉంటాయి. క్వింటాల్‌కు రూ.80లు చెల్లించాల్సిన కమీషన్ జాప్యం వలన డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు.

అప్పులు తెచ్చి షాపుల నిర్వహణ..

ఇప్పటికే చాలీచాలని కమిషన్లతో పనిచేస్తున్నామని, ఇచ్చే కమీషన్ డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వండ లేదని వారు ఆరోపించారు. నెలల తరబడి కమీషన్ ఇవ్వకపోవటంతో డీలర్లు అప్పులు తెచ్చి షాపులను నిర్వహిస్తున్నారు. షాపు అద్దె, కరెంట్ బిల్లు, నెట్ బిల్లు తదితర ఖర్చులు ప్రతినెల డీలర్లు భరించాల్సి వస్తోంది. గతంతో పెంచిన కమీషన్ ఒక కేజీకి 10పైసలు గత ఏప్రిల్ నుంచి రావాల్సి ఉంది.

వెంటనే కమిషన్ విడుదల చేయాలి..

ఖమ్మం జిల్లాలో సుమారు 784 రేషన్‌షాపులు ద్వారా బియ్యం పంపిణీ అవుతున్నాయి. డీలర్లకు బియ్యం కమీషన్‌తో పాటుగా, ఖాళీగన్నీ సంచుల డబ్బులు కూడా రావాల్సి ఉందని డీలర్లు పేర్కొన్నారు. సత్వరమే బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ డబ్బులు చెల్లించాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిర్వహణ భారంగా ఉంది..



నెల నెల ప్రభుత్వం కమీషన్ చెల్లించకపోవటంతో రేషన్ షాపుల నిర్వాహణ ఆర్థికంగా భారమౌతుంది. ప్రస్తుతం వినియోగదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నాం. గత నాలుగు నెలలుగా కమీషన్ డబ్బులు విడుదల చేయకపోవటంతో ఇబ్బందులు పడుతున్నాం.

– జిల్లెళ్ల భాస్కర్‌రెడ్డి, డీలర్, కప్పల బంధం

జర్నలిస్టుల సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం



వైరా: సీఎంకు పోస్టు కార్డులు పంపుతున్న జర్నలిస్టులు



మధిరలో..



సత్తుపల్లిలో..

మధిర/ వైరా/ కొణిజర్ల/ సత్తుపల్లిటౌన్/ పెనుబల్లి: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమన్ని ప్రారంభించారు. మధిర మండలంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ)నాయకులు నాళ్ల వెంకటేశ్వరరావు, రామోజు యోగేష్, సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో సత్తుపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్త పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా మధిర, వైరా, కొణిజర్ల, పెనుబల్లి మండలాల్లోని, సత్తుపల్లి పట్టణంలోని జర్నలిస్టులు పాల్గొని ప్రభుత్వానికి కార్డులు పంపించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టులు సైతం కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సుదీర్ఘకాలంలో జర్నలిజం వృత్తిలో పనిచేస్తున్న తమకు కనీసం ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు లేవన్నారు. ఈ నెల 3 నుంచి జరగబోయే శాసనసభ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరారు. ఆంధ్ర సరిహద్దులో ఉన్న తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన విధంగానే ఇక్కడి జర్నలిస్టులు ఐక్య పోరాటం ద్వారా ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో కె.సతీష్, చిన్ని బాలకృష్ణ, ఐ.శ్రీను, బి.రామకృష్ణ, మునీర్, రాంబాబు, కోట అశోక్, సుకభోగి రాము, వేము చంద్ర, జంగం కిరణ్, జర్నలిస్టు సంఘం నాయకులు ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, దాసరి శ్రీనివాసరావు, గద్వాల రవీందర్, కొత్త వెంకటేశ్వరరావు, బుచ్చిరామారావు, శ్రీకాంత్, నవీన్, వినోద్, మనోహర్, శేషగిరి, అతావుల్లా కృష్ణ, నరసింహారావు, నాగరాజు, శ్రీను, మహేష్, సుభాని, యాసా నరసింహారావు, మోటపోతుల బాబూరావు, పగడాల మధు, కొండబాల నవీన్, ముత్తనబోయిన శ్రీనివాసరావు, షేక్.నాగులుమీరా, కవిడ రాము, కె.రవికుమార్, పులిచర్ల నాగప్రసాద్, ప్రకాష్, ఎస్‌కే ఆజీ, గోపిశెట్టి నరసింహారావు, మిట్టపల్లి కిరణ్, అరికె కిరణ్, జోనబోయిన శ్రీనివాసరావు, పాదిలి భాస్కర్, చెన్ను కిషోర్, జనార్దన్, జిల్లెల శ్రీను, కొలికపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

చింతకాని: మండలంలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈఓ సోమశేఖరశర్మ సోమవారం తనిఖీ చేశారు. ఈసందరభంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే, పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలని, మెనూ ప్రకారం భోజనం సమకూర్చాలని హెచ్ఎం, ఉపాధ్యాయులను ఆదేశించారు.

కొమరంభీం విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

పెనుబల్లి : పెనుబల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఆదివాసీ నాయకుడు కొమరంభీం విగ్రహ నిర్మాణ ఏర్పాటుకు ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ యువజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, గంగాధర్, బుచ్చయ్య, పెనుబల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్రావు, రవికుమార్, పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావు నాయక్, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



భగవాన్‌నాయక్ తండలో తీజ్ వేడుకలు నిర్వహిస్తున్న గిరిజనులు

ఏన్కూరు: మండలంలోని భగవాన్‌నాయక్ తండ, అక్కినపురం తండావాసలు తీజ్ వేడుకలు ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆటపాటలతో, మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్, జిల్లా నాయకులు దశరథ్‌నాయక్, కేశవనాయక్, నరేష్ నాయక్, కాంగ్రెస్ నాయకుడు మాలోత్ రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఔదార్యం



తూతకలింగన్నపేటలో రోడ్డుపై గుంతలు పూడ్చుతున్న దృశ్యం

ఏన్కూరు: ఇటీవల కురిసన వర్షాలకు మండలంలోని తూతకలింగన్నపేట రోడ్లు గుంతలు పడ్డాయి. విషయం తెలుసుకున్న ఆరికాయలపాడు ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు గుంతల్లో గ్రావెల్ వేసి జేసీబీతో రోడ్డు బాగు చేయించి తన మంచి మనసును చాటుకున్నాడు.

అరుణాచలంలో.. అన్నదానం

పెనుబల్లి: తమిళనాడులోని అరుణాచలం పుణ్యక్షేత్రంలో పెనుబల్లి మండల భక్తులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమికి పెనుబల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున అరుణాచలం గిరి ప్రదర్శనకు తరలివెళ్తంటారు. ఈ క్రమంలో భాగంగానే మండల భక్తులు అన్నదానం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన కృష్ణారావు రూ.6వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో అరుణాచల భక్త బృందం సభ్యులు శ్రీనివాసరావు, నారాయణగౌడ్, గోవర్ధన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

వేంసూరు: మండలంలోని పల్లెవాడ గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను కలుసుకొని శాలువా కప్పి సన్మానించారు. పల్లెవాడ నుంచి సత్తెమ్మ గుడి రోడ్డు అధ్వానంగా ఉండడంతో విషయాన్ని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఆయన రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, వేణు, వెంకటేశ్వరరావు, రామారావు, అప్పారావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

జాల నర్సింహులు మృతికి సంతాపం

కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరుకు చెందిన జాల నర్సింహులు సోమవారం తెల్లారు జామున అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మృతుని నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రామారావు, డాక్టర్ రఘు, చందర్‌రావు, కె.ప్రసాద్, జమలయ్య, శ్రీనివాసరావు, అప్పారావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుగుణమ్మ మృతికి..

బోనకల్: మండలంలోని నారాయణపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సూర్యదేవర సుధాకర్ మాతృమూర్తి సుగుణమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీ నామా క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ సత్యనారాయణ సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు చేబ్రోలు మల్లిఖారున్‌రావు, నాగేశ్వరరావు, వైరా మండల ఉద్యోగులు వెంకటేశ్వర్లు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి

కల్లూరు రూరల్: కళ్లకలక సోకిన వ్యక్తులు పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని చెన్నూరు ప్రభుత్వ వైద్యురాలు తబస్సుం అన్నారు. కళ్లకలన సోకిన వారు తరుచు కంటిని శుభ్రమైన నీటితో కడుక్కోవాలన్నారు. కాంటాక్ట్ లెన్స్ ను వినియోగించొద్దని, అతడు వాడిన టవల్స్ ఇతరులు ఉపయోగించ కూడదన్నారు. వైద్యుడి సలహా మేరకు కంటి డ్రాఫ్, ఇతర ఔషధాలు వాడాలన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించాలి



బ్లీచింగ్ చల్లుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది

చింతకాని: వర్షాకాల సీజన్ దృష్ట్యా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించాలని గ్రామసర్పంచ్‌లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపెద్దలు, వైద్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళపై ఫైనాన్స్ సిబ్బంది దౌర్జన్యం

మధిర: మండలంలోని ఖమ్మంపాడుకు చెందిన తమ ఇంటిపైకి వచ్చిన ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది బీభత్సం సృష్టించారని గిరిజన మహిళా రైతు తేజావత్ వజ్రమ్మ ఆరోపించారు. ఈమేరకు ఆమె వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. వ్యవసాయ ఖర్చుల నిమిత్తం ఆమె నాలుగేళ్ల క్రితం మధిరలోని మహేంద్ర ఫైనాన్స్ రూ.1.50 లక్షల రుణం తీసుకోగా, రూ.1.20 లక్షలు ఇచ్చారు. ప్రతీ ఆరునెలల కోసారి రూ.25వేలు చెల్లిస్తున్న ఆమె గత మూడు కిస్తీలు చెల్లించలేదు. దీంతో సంస్థ సిబ్బంది తన ఇంటికి వచ్చి దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించింది. అయితే, రుణం మొత్తం ఒకేసారి చెల్లిస్తానని, సర్టిఫికెట్ ఇవ్వాలని కోరగా, వజ్రమ్మతో పాటు ఆమె వెంట ఉన్న వారిని దుర్భాషలాడారు. దీంతో సీపీఎం నాయకులతో కలిసి సోమవారం సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. నాయకులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్, వడిత్య లాలు, అంగడాల అమరయ్య, హరిబాబు పాల్గొన్నారు.

పూరీ బాగాలేదన్నందుకు..

పట్టణంలోని ఓ హోటల్‌లో టిఫిన్ బాగాలేదన్నందుకు సిబ్బంది దౌర్జన్యం చేశారని ఓ వ్యక్తి ఆరోపించాడు. హోటల్‌లో సోమవారం టిఫిన్ చేసేందుకు వచ్చిన శ్యాం పూరీ గట్టిగా ఉందని చెబితే ఇంకొకటి తీసుకోండని నిర్లక్ష్యంగా చెప్పడమే కాక తనను దూషించారని పేర్కొన్నాడు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు శ్యాం ఫిర్యాదు చేశాడు.

బీఆర్ఎస్‌తోనే ఉజ్వల భవిష్యత్



వైరా: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: తెలంగాణకు బీఆర్ఎస్‌తోనే ఉజ్వల భవిష్యత్ ఉందని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. వైరా, కొణిజర్ల మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అందించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైరా మండలంలో 10 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.2,53,000లు, కొణిజర్ల మండలంలో ఇద్దరికి మంజూరైన రూ.50.000లకు సంబంధించిన చెక్కులను అందజేశారు.

ఎమ్మెల్యేకు హోంగార్డుల వినతి..

అసెంబ్లీ సమావేశాల్లో హోంగార్డుల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని వైరా సబ్‌డివిజన్ పరిధిలోని హోంగార్డులు ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్‌లాల్‌మహ్మద్, హోంగార్డులు మహబూబ్ అలీ, బషీర్, శంకర్, గోపి, ప్రకాశ్, రమేష్, మల్లిఖార్జునరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాల, సింగరాయపాలెం, కొండవనమాల గ్రామాల నుంచి పలు కుటుంబాల వారు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కవిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పార్టీలో చేరిన వారితో జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్

బోనకల్: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలోని పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జెడ్పీ చైర్మన్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో ముందుకెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీను, మండల అధ్యక్షుడు మల్లిఖార్జున్‌రావు, ప్రసాద్, కృష్ణ, హుస్సేన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతియుత ర్యాలీ



మధిరలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



ముదిగొండలో..

మధిర/ముదిగొండ: మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చీలపై హింసాత్మకమైన దాడులకు నిరసనగా క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మధిర క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిలుగుమాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రార్థనలు చేసి ర్యాలీ ప్రారంభించారు. క్రైస్తవ పెద్దలు ఆనందరావు, నిత్యానందం ప్రార్థనలు చేశారు. అదే విధంగా ముదిగొండలో ఖమ్మం – కోదాడ ప్రధాన సెంటర్లో క్రైస్తవులు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు టి.దయాకర్, ఏసురత్నం, టి.జాన్‌వెస్లీ, జోసఫ్, జయకుమార్, ఆనందరావు, యోహాను, సంఘం ప్రతినిధులు దానియేలు, సామేలు, నవీన్, దినకరన్, సుదాకర్, యోబు, ఉపేందర్, రక్షణకుమార్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇద్దరి విద్యార్థులకు వాసవి క్లబ్ నిర్వాహకులు నగదు బహుమతులు, మెమెంటోలు అందించారు. గత సంవత్సరం పది ఫలితాల్లో మీనవోలు గ్రామానికి చెందిన శ్రీభాస్కర మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఎర్రుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల లకు చెందిన విద్యార్థులు తోట ఉత్తేజిత, గుమ్మడిరాజుల శ్రీలేఖ 10 జీపీఏ మార్కులు సాధించారు. వీరిని వాసవీ క్లబ్ కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షులు దొడ్డా అశోక్‌కుమార్, హెచ్ఎంలు మురళీమోహన్‌రావు, సూర్యనారాయణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింహారావు, అప్పారావు తదితరులున్నారు.

పేదల ఆశాజ్యోతి ఎంపీ నామ

ఏన్కూరు: పేదల ఆశాజ్యోతి ఎంపీ నామ నాగేశ్వరావు అని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరావు తెలిపారు. మండల కేంద్రంలో నామ ముత్తయ్య ట్రస్ట్ అధ్వర్యంలో ఎంపీ నామనాగేశ్వరావు ఆదేశాల మేరకు సోమవారం ఆటోడ్రైవర్లకు ఖాకీ యూనిఫాంను అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బుజ్జీ, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరావు, సురేష్‌నాయక్, ధర్మారావు, నాగయ్య, బాలాజీ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

పెనుబల్లి: మండలంలోని పలు గ్రామాల యూపీఎస్ పాఠశాలల్లోని విద్యార్థులకు సప్తపది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ నోట్ పుస్తకాలను క్లబ్ అధ్యక్షుడు నాళ్ల జయరాం అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్‌కె అబ్దుల్ సలాం, సుంకర సత్యనారాయణ, వినాయక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

వైరారూరల్: మండలంలోని గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సోమవారం రెండు ఫ్యాన్లను వితరణగా హెచ్ఎం కూరకుల సైదయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉదయశ్రీ, ఉషశ్రీ, నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంసూరు: మండలంలోని వేంసూరు, మర్లపాడు, చౌడవరం, ఎర్రగుంటపాడు తో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ అంకురావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ నిర్వహణ కొరకు ఏర్పడనున్న అంతరాయం కొరకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ సాయమేది..?



ఇల్లు కూలిన దృశ్యం

కల్లూరు రూరల్: వర్షాలకు పడిపోయిన గృహాలకు ప్రభుత్వం సాయం అందించాలని బాధితులు డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరిత్యాలతో ఆస్తి నష్టం జరిగినప్పుడు రెవెన్యూ అధికారులు సందర్శించి, నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి, అవి మంజూరై బాధితులకు అందేలోపు పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది.

పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



తల్లాడ: మద్దతు తెలుపుతున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



ముదిగొండ: వంటావార్పు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

ఏన్కూరు/తల్లాడ/ముదిగొండ: గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సోమవారం ఏన్కూరు, తల్లాడ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్సీ ప్రకారం నెలకు రూ.19,000 చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా ముదిగొండలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు వంటావార్పు కార్యక్రమం చేపట్టి అక్కడే భోజనాలు చేశారు. వీరి సమ్మెకు మద్దతుగా గ్రామ సర్పంచ్ వల్లూరి వరలక్ష్మి, భద్రారెడ్డి దంపతులు 150 మంది జీపీ కార్మికులకు అవసరమైన బియ్యం, వంట సరుకులు అందించారు. ఈ కార్యక్రమాలల్లో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు లాల్‌మియా, జాటో కృష్ణ, కొండే వెంకటేశ్వరావు, సీపీఎం నాయకులు బాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బాబు, లాల్‌మియా, శ్రీహరి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, యాకూబ్, శంకర్, రామక్రిష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.